# కొంచెం నయం

శ్రీ గోతుల నాగేశ్వరరావు

ఎక్కడికి వెళ్తున్నావు?'

''హాస్పటల్‌కి''

''ఎందుకు?''

"సుబ్బారావును చూడడానికి"

"జ్వరమా అతనికి?"

"మనస్సు చెదిరింది. పిచ్చివాడై పోయాడు"

"అసలు కారణం?''

''తరువాత చెప్తాలే"

ఇద్దరు విడిపోయారు. నాగేశ్వరరావు హాస్పటలుకు వెళ్ళాడు. సుఖంగా నిద్రపోతున్నాడు సుబ్బారావు.

సుబ్బారావుకు దెయ్యాలంటే నమ్మకంలేదు. తనెప్పుడు దెయ్యాల్ని చూడలేదు. కాని చూడాల్నుంది; అందుకోసం విశ్వప్రయత్నం చేసేవాడు.

ఒకసారి స్కూలుప్యూను చూపిస్తానంటే వాడికి రెండురూపాయలిచ్చి ఆరాత్రివెళ్ళి స్కూల్లో నైటువాచరుతోపాటు నిద్రపోయాడు.

తరువాత హాస్టలుకు వచ్చాడు. నాగేశ్వరరావు అప్పుడు ఇంటర్ చదువుతున్నాడు.

సుబ్బారావుకి దెయ్యాల్ని చూపించమని ప్రాధేయపడ్డాడు కుఱ్ఱవాళ్ళను. ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు వాళ్ళు. చివరకు ''సరే" నన్నారు, రాత్రి పన్నెండుగంటలకు రమ్మన్నారు. సుబ్బారావు వెళ్ళిపోయాడు.

కుఱ్ఱవాళ్ళు నాగేశ్వరరావును పిలిచారు. తము చేసినపని, ఆ చిక్కు తప్పించమనికోరేరు. ఒక్క నిమిషం ఆలోచించాడు నాగేశ్వరరావు. భయపడ వద్దని సలహాయిచ్చాడు.

అతను చెయ్యదలచుకున్నది ఎవరికి చెప్ప లేదు. ఏమిచేస్తాడో అని అంతా ఆలోచిస్తున్నారు.

రాత్రి పదిగంటలకు నాగేశ్వరరావు హాస్టలులో నుండి పారిపోయ్యాడు; కుఱ్ఱవాళ్ళకి భయం వేసింది, అంతా దైవముమీద భారంవేసి కూర్చున్నారు.

సుబ్బారావు వచ్చాడు. వాళ్ళకి ఏమిచెప్పాలో తెలియలేదు. స్మశానం దేన్నో వాళ్ళ తోటలోది చూపించుదామనుకున్నారు. సరిగ్గా పన్నెండుగంటలకి బైలుదేరారు తోటలోకి.

రెండు అడుగులు వేసేరోలేదో ముందున్న సుబ్బారావు "బాబోయ్" అన్నాడు తోటలో. అంతా అటుచూశారు. ఏదో నల్లటి ఆకారంగా గోడమీది నుండి దిగివస్తోంది. ఎఱ్ఱగా ఏమిటో వెలిగి ఆరి పోతోంది. ఆ పంచమినాటివెన్నెలలో అర్ధరాత్రి ఆ ఆకారం వారికి భయంకొలిపింది. అంతా నెమ్మదిగా వెనక్కు అడుగులు వెయ్యబోయారు.

ఆ నల్లని ఆకారం 'ఊ' అంటూ గోడదిగి తరుముకు వచ్చింది. అంతా క్రిందుమీదుగా పరిగెత్తారు. ఆ పరిగెత్తడంలో చాలామంది పడి పోయారు.

సుబ్బారావు సంగతిచెప్పనే అక్కరలేదు. నల్లని ఆకారం అతన్నే ముఖ్యంగా తరుముతోంది. పరుగెత్తి, పరుగెత్తి పడిపోయాడు. దగ్గరకువచ్చి లేవదీసింది అతన్ని నల్లని దయ్యం; అతను కేక వెయ్యలేకపోయ్యాడు. అతిగా భయంవేసి స్మృతి తప్పిపోయింది.

అంతా విశ్వప్రయత్నంచేసి అతనికి తెలివి తెప్పించారు. వెంటనే జ్వరం వచ్చింది. నోట మాటపడిపోయింది. హాస్పటలులో చేర్చారు. కొంతవరకు నయం.

నాటినుంచీ ప్రతీదినం నాగేశ్వరరావు వెళ్ళి చూసి వస్తుంటాడు.


సర్వమేహరోగ సంహారి.

## ఎలిక్సరైన్

ధాతువృద్ధి కరిణి

సంజీవికరణి అనబడు మళయాళ మహామూలికలచే ఆయుర్వేదక్రమము ననుసరించి తయారింపబడిన దివ్యౌషధరాజము.



దీనికి పత్యముండదు, తినరుచికల్గి రక్తమును శుద్ధీకరించి వృద్ధిచేయునది. శరీరమందు దళ, యెముకలు, నాడులు మొదలగువాటిని బలపరచుటలో అమృత తుల్యమగు సంజీవియనదగును. దీనివల్ల బహుకాలముగానుకడు తెలుపు, మేహ వెట్ట, దుర్నీరు మూలకాక, నరముల పట్టింపు, లింగరణములు, మేహపడలు, దురద, గజ్జి, తీట, మలబద్ధము, అజీర్ణము, కాళ్ళు చేతులు తీపు, వడుమునొప్పి, తల త్రిప్పటి, మూత్రవ్యాధి మొదలగు రోగములనుపోకార్చి, శరీరమందు క్రొత్త బలమును కలిగించి, భోగసౌఖ్యము ననుభవించునట్టి యవ్వనత్వమును సంపాదింపగలది. దీనిని ఒకతూరి మా వద్దనుండి రప్పించి సేవించిన దీని అపూర్వగుణము తెలుసునే కాని మేము యెక్కువగా వివరించి వ్రాయుటవల్ల నేమి ప్రయోజనమని ఇంతటితోనే నిలుపుకున్నాము. ఈ మహాఔషధమును విశేషద్రవ్యముచేత తయారింపబడినందుననున్ను, దీనికిగల అపారశక్తిని గురించిన్నీ దీనికీపేరు పెట్టినయతిమి.

దీనిని పురుషులు, స్త్రీలు, వృద్ధులు మొదలగువారు భుజించవచ్చును.

20. దినములు (40 పూటలకు) రాగల ఔషధము 1 కి. రూ. 2—4—0